www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 3 ఆగస్టు 2023
5
కాకినాడ



సనాతన ధర్మం కాదు సామాజిక స్పృహ కావాలి

ప్రజాశక్తి-కాకినాడ

పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు సనాతన హిందూ ధర్మ ప్రచారం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో విద్యను కాషాయీకరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం గర్హనీయం అన్నారు. ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని వెంటనే ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల్లో సామాజిక స్పృహ, సేవా దృక్పథం పెంచే విధంగా సిలబస్, ప్రచారం ఉండాలన్నారు. విద్యార్థుల్లో అన్ని కులాలు, మతాలకు చెందినవారుంటారని, మనది లౌకిక రాజ్యాంగం అని రాజ్యాంగం బద్ధులై ఉంటామని ప్రమాణం చేసిన రాష్ట్ర మంత్రి పాఠశాలల్లో మతప్రచారం చేస్తామని ప్రకటించడం విద్యార్థుల మధ్య చిచ్చు రేపుతోందన్నారు.

పూర్తికాని సచివాలయ నిర్మాణాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఉపాధి హామీ పథకం కన్వర్జెన్సీ నిధులతో మూడేళ్ల క్రితం చేపట్టిన సచివాలయాలు, ఆర్‌బికెలు, వెల్నెస్ సెంటర్లు, డిజిటల్ గ్రంథాలయాల భవన నిర్మాణ పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అత్యధిక మంది కాంట్రాక్టర్లు ఎక్కడి కక్కడ పనులు ఆపేశారు. మొత్తం 1200 భవనాలకుగాను ఇంతవరకు 237 భవనాలు పూర్తయ్యాయి. ఇందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం కావడంతో భవన నిర్మాణ గడువును తరచూ పొడిగిస్తున్నది. అయినప్పటికీ ఇప్పట్లో పూర్తయ్యే పరిస్థితి కనిపించడంలేదు.

ప్రస్తుత కాకినాడ జిల్లా పరిధిలో ఉపాధి హామీ పథకం కన్వర్జెన్సీ నిధులతో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, డిజిటల్ గ్రంథాలయాలకు భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సుమారు మూడేళ్ల క్రితం 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.140.69 కోట్లతో 446, గ్రామ సచివాలయాలకు రూ.90 కోట్లతో 338 రైతు భరోసా కేంద్రాలకు, రూ.60.68 కోట్లతో 350 వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్లు నిర్మించేందుకు ప్రభుత్వం విధివిధానాలు రూపొందించింది. ఇప్పటివరకు గ్రామ సచివాలయ నిర్మాణాలు 141 పూర్తి కాగా అందులో 70 సచివాలయాలను అధికారులు అందజేశారు. మిగిలిన 71 సచివాలయాలు రాజకీయ నాయకుల నిర్లక్ష్యంతో క్షేత్రస్థాయిలో జరగని పరిస్థితి నెలకొంది. మిగిలిన 300 సచివాలయాలు వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయి. వీటితోపాటుగా రైతు భరోసా కేంద్రాలు 59 పూర్తి కాగా, 30 రైతు భరోసా కేంద్రాలను అధికారులకు అందించారు. మిగిలినవి ప్రారంభోత్సవానికి ఎదురు చూస్తుండగా మిగిలిన 260 రైతు భరోసా కేంద్రాలు వివిధ దశల నిర్మాణాల్లో ఉన్నాయి. వైఎస్ఆర్ హెల్త్ సెంటర్లు కూడా 37 పూర్తికాగా, హెల్త్ సెంటర్లను ప్రారంభించి మిగిలినవి అలానే వదిలి వేశారు. సుమారు 2009 పైగా హెల్త్ సెంటర్ల నిర్మాణాలలో ఉన్నాయి. అధికార పార్టీకి చెందిన కొంతమంది స్థానిక నాయకులు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి భవన నిర్మాణ పనులు చేపట్టారు. వాస్తవంగా ఏడాదిలోగా పనులు పూర్తి చేయాలి. కానీ చేసిన పనులకు బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పనులు ఆపేశారు. కేంద్ర ప్రభుత్వం తన వాటాగా విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వేరే పథకాలకు మళ్లించడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. అయితే ఇప్పటివరకు బిల్లులు చెల్లించడంలేదంటూ పనులు ఆపివేసిన జనవరి నుంచి యథావిధిగా బిల్లులు చెల్లిస్తున్నారు.

ఇంతవరకు సచివాలయాలు, ఆర్‌బికెలు, వెల్నెస్ సెంటర్లకు సంబంధించి 237 భవనాలు పూర్తయ్యాయి. మరో 450 భవనాల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణాలకు వాలాచోట్ల పునాదులు తీయలేదు. పూర్తి చేసిన భవనాలకు సంబంధించి సుమారు రూ.112 కోట్ల మేరకు బిల్లులు చెల్లించినట్లు తెలిసింది. మరోవైపు భవన నిర్మాణ సామాగ్రి ధరలు పెరగడం, పనులు పూర్తిచేస్తే ప్రభుత్వం బిల్లులు ఇస్తుందో, లేదో సందేహంతో పలువురు కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను కొనసాగించడం ముందూ వెనకా ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో కొద్ది సాధారణ ఎన్నికలు జరగనుండడంతో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను సెప్టెంబరు నెలాఖరునాటికి పూర్తి చేయించాలని ప్రభుత్వం తాజాగా జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. కాకినాడ జిల్లా కలెక్టర్ ఈ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు కాంట్రాక్టర్లతో మాట్లాడి మధ్యలో నిలిపేసిన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. కాని పనుల్లో మాత్రం పురోగతి కనిపించడంలేదు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే పనులను పునఃప్రారంభించేది లేదని కాంట్రాక్టర్లు తెగేసి చెబుతున్నారు.


ఉప్పాడ కొత్తపల్లిలో పూర్తి కాని సచివాలయ భవనం



సమన్వయంతో ముందుకు వెళతాం

జిల్లాలో వివిధ దశల్లో ఆగిన సచివాలయాలు, ఆర్‌బికెలు, నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు విడుదలయ్యాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు జరిగిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లింపుల కోసం ప్రతిపాదించాం. పనులు మధ్యలో ఆపేసి, నిర్మాణ పనులు చేపట్టని కాంట్రాక్టర్లకు వివరణ కోరతాము. రానున్న రెండునెలల్లో పనులు పూర్తయ్యేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళతాం.

- బివి.సత్యనారాయణ మూర్తి ఇఇ, పిఆర్ ఇంజనీరింగ్.



జాతాలో ప్రసంగిస్తున్న ప్రభావతి

మహిళలపై హింసను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు

ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి

ప్రజాశక్తి - పెద్దాపురం

మహిళలపై హింసను అరికట్టవలసిన ప్రభుత్వాలు హింసను ప్రోత్సహించేలా వ్యవహరిస్తున్నాయని అఖిల భారత మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి అన్నారు. మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని ఐద్వా ఆధ్వర్యంలో జూలై 28న శ్రీకాకుళంలో ప్రారంభమైన జాతా పెద్దాపురం చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక కొండయ్య పేట, మిరపకాయల వీధి, వరహాలయ్యపేటలో ఐద్వా పట్టణ కార్యదర్శి కూనిరెడ్డి అరుణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలలో ప్రభావతి ప్రసంగించారు. దేశంలో, రాష్ట్రంలోనూ మహిళలపై హింసాకాండ రోజురోజుకు పెరుగుతోందన్నారు. మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంపీలు సైతం మహిళలపై వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు మద్యాన్ని నియంత్రించి మహిళల కళ్లల్లో ఆనందాన్ని నింపుతానని ప్రకటించారన్నారు. నేడు మద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పాలన సాగించడం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళలపై జరుగుతున్న హింసాకాండ, అత్యాచారాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలలో మహిళలు ఎక్కువగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి వరలక్ష్మి, సహాయ కార్యదర్శులు పూర్ణ, రమణి, సత్యవతి, రొంగల సుబ్బలక్ష్మి, టి.పద్మ, లిల్లీ, అమ్ములు, సావిత్రి, సూరమ్మ, అమత, నవత పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు దారపురెడ్డి కృష్ణ, రొంగల వీర్రాజు, దారపురెడ్డి సత్యనారాయణ బృందం గీతాలు ఆలపించారు.

జిల్లాలో సజావుగా ఓటరు సర్వే

ప్రజాశక్తి-కాకినాడ

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంటింటి ఓటర్ల సర్వే జిల్లాలో విజయవంతంగా సాగుతోందని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కోర్టు హాల్లో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి ఇలక్కియ మాట్లాడుతూ బిఎల్‌ఒల ద్వారా 2023, జులై 21న ఇంటింటి సర్వే ప్రారంభమైందని ఈ ప్రక్రియ అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో సజావుగా సాగుతోందని చెప్పారు. ఇప్పటికే 25.60 శాతం మేర గృహ సందర్శన జరిగిందని వెల్లడించారు. ఫారం-6 ద్వారా 2024, జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంటింటి సర్వేకు సంబంధించిన వివరాలను ప్రతి వారం నియోజకవర్గ, జిల్లాస్థాయిలో జరిగే సమావేశాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందిస్తామన్నారు. ఏవైనా సందేహాలున్నా నివృత్తి చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ఇప్పటికే బిఎల్ఎలను నియమించినందున ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024 కింద దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ కాంగ్రెస్), జి.సాయిబాబు (తెలుగుదేశం), కె.పోతురాజు (కాంగ్రెస్), పి.రవికుమార్ (బిజెపి), కె.వీరబాబు (సిపిఎం), ఎస్.అప్పారావు (బిఎస్‌పి), ఎం.రాజశేఖర్ (సిపిఎం), ఎన్.శివ(ఆమ్ ఆద్మీ పార్టీ) తదితరులు హాజరయ్యారు.

రైతాంగ సమస్యలను విస్మరించిన ప్రభుత్వం

ప్రజాశక్తి- పెద్దాపురం

రాష్ట్రంలో రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. బుధవారం పెద్దాపురం మండలం కాండ్రకోటలోని సాగు, తాగునీటి ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయన కూలిపోయిన దబ్బకాలవ వంతెన శిథిలాలను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని రైతులతో మాట్లాడి సాగు నీటి, వ్యవసాయ సమస్యల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంతెన కూలిపోయి రెండేళ్లు గడిచినా ఈనాటికీ వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయలేదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పూర్తిస్థాయిలో పంట భూములకు సాగునీటిని అందించడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు కూడా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిశెట్టి నాని, చాగంటి గోపాలకృష్ణ, పేకేటి దొరబాబు, మర్లావ సర్పంచ్ తోట రామకృష్ణ, బొరుసు రాజు, గుత్తుల సూర్యావతి, నంది ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు వైసిపి కౌన్సిలర్ల రాజీనామా

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీలో వైసిపికి ఎదురు దెబ్బ తగిలింది. ఇటీవలే 14వ వార్డు కౌన్సిలర్ మోదీ నారాయణస్వామి వైసిపి రాజీనామా చేసి టిడిపిలో చేరగా బుధవారం మరో నలుగురు పార్టీకి రాజీనామా చేశారు. 4వ వార్డ్ కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ, 6వ వార్డు కౌన్సిలర్ కోణాల వెంకటరమణ, 18వ వార్డ్ కౌన్సిలర్ ఎండగుండి నాగబాబు తమ అనుచరులతో కలిసి వైసిపికి రాజీనామా చేశారు. వీరు ఈనెల ఏడో తేదీన ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ఏలూరు రిజర్వాయర్ పరిశీలనకు వస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరన్నట్టు తెలిపారు. ఏలేశ్వరంలో 20 వార్డులు ఉండగా 5 వార్డులు టిడిపి, 15 వార్డులు వైసిపి గెలుపొందాయి. వైసిపి నుండి నాలుగు వార్డు కౌన్సిలర్లు రాజీనామా చేయడంతో 11 వార్డు కౌన్సిలర్లు ఉండగా వారిలో కూడా ఇద్దరు కౌన్సిలర్లు చైర్‌పర్సన్‌తో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. వారు కూడా వైసిపిని వీడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.


విలేకరులతో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

సమస్యల పరిష్కారానికే 'గడప గడపకూ'

ప్రజాశక్తి-గండేపల్లి

సమస్యలు ఉంటే పరిష్కరించేందుకే గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు, బుధవారం మురారిలో సర్పంచ్ ఆనంద్‌బాబు, ఉప సర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకూ కార్యక్రమంలో ఎంఎల్ఎ చంటిబాబు పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి వారి సమస్యలు గుర్తించి పరిష్కరించే దిశగా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చల్లగళ్ల దొరబాబు, వైస్ ఎంపిపి కుంచే రాజా, మార్కెట్ యార్డ్ చైర్మన్ జనపరెడ్డి బాబు, తహశీల్దారు కెవివి.సత్యనారాయణ, ఎంపిడిఒ వెంకటరామన్, యుపిఆర్‌డిబిఎస్ఎన్.మూర్తి, పంచాయతీ కార్యదర్శి, పోతుల శిరీష పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చంటిబాబు, వసంత్

కార్టూ'నిజం'



మద్యం బాండ్లతో మరో 8 వేల కోట్ల అప్పు

సామర్లకోటలో వందే భారత్ హాల్ట్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు సామర్లకోట రైల్వే స్టేషన్‌లో ఒక నిమిషం పాటు హాల్టు ఇస్తూ రైల్వే ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారని రైల్వే స్టేషన్ మేనేజరు కె.రమేష్ చెప్పారు. ఇటీవల కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాత్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి సామర్లకోట రైల్వే జంక్షన్లో వందే భారత్ ఎక్‌ప్రెస్ రైలుకు హాల్ట్ ఇవ్వాల్సిందిగా కోరారు. దీనిపై రైల్వే మంత్రి స్పందించే ప్రయాణికుల సౌకర్యార్థం సామర్లకోట జంక్షన్‌లో వందే భరత్ రైలు హాల్ట్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మణిపూర్ ఘటనకు నిరసనగా ర్యాలీ

ప్రజాశక్తి- రౌతులపూడి

మణిపూర్ సంఘటనకు వ్యతిరేకంగా క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రౌతులపూడిలో శాంతిర్యాలీ నిర్వహించారు. ఫెలోషిప్ నాయకులు రవికుమార్, ఇశ్రాయేలు, దానియేలు, ఏసన్న తదితరుల ఆధ్వర్యంలో తహశీల్దార్ భీమారావు, ఎస్ఐ అబ్దుల్ నబీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సామ్యూల్, బండారు బైరాగి, జ్యోతిబాబు తదితరులు ఉన్నారు.

రైతులకు విత్తనాల అందజేత

ప్రజాశక్తి- రౌతులపూడి

రౌతులపూడిలో రైతు భరోసా కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ పథకంలో మంజూరైన విత్తనాలను షెడ్యూల్ కులాలకు చెందిన రైతులకు పంపిణీ చేశారు. జెడ్‌పిటిసి గోళ్ల లక్ష్మణ మూర్తి, వ్యవసాయ అభివద్ధి కమిటీ చైర్మన్ భాస్కర్ బాబుర, వైసిపి మండల అధ్యక్షుడు శ్రీను, డిసిసిబి డైరెక్టర్ మధు, ఎఒ ఈశ్వరరావు, సేంద్రియ వ్యవసాయ సిబ్బంది దాడి వరలక్ష్మి, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థికి సానా సాయం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థి వార్షిక ఫీజును సానా సతీష్ బాబు ఫౌండేషన్ చెల్లించింది. సివిల్ ఇంజినీరింగ్ ఉత్తమ ప్రతిభ చూపుతున్న ఆదిత్య కుమార్‌కు చివరి సంవత్సరం వార్షిక ఫీజు విషయంలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. విషయం తెలుసుకున్న సాన సతీష్ బాబు ఫౌండేషన్ అతనికి కావాల్సిన ఫీజు ఏర్పాట్లు చేశారు.

మహిళలను మోసం చేసిన వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లుగా మహిళలను నమ్మించి మోసం చేసిందని మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు విమర్శించారు. బుధవారం స్థానిక 32వ డివిజన్‌లో భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమంలో ఆయన టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను స్థానిక ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్ మహిళలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కారన్నారు. చదువుకునే ప్రతి బిడ్డకూ అమ్మబడి అందజేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇంటిలో ఒక బిడ్డకే పరిమితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, నాయకులు రిక్కా లక్ష్మి, తోట రెడ్డి, బాక్సర్, జిలానీ, అబ్దుల్ గాలీబ్, గొర్రెల గోపి, సయ్యద్, దారపు సుబ్రహ్మణ్యం రెడ్డి, ఖాజా మొహిద్దీన్, బొల్లోజు సూరిబాబు, గ్రంధి నాగరాజు, రిక్కా సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

43 కుటుంబాలకు ఇళ్ల స్థలాల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రెండో వార్డులో కాల్వగట్టుపై నివసిస్తున్న సుమారు 43 కుటుంబాలకు రూరల్ ఎంఎల్ఎ కన్నబాబు బుధవారం జగనన్న ఇళ్ళస్థలాలను పంపిణీ చేశారు. కాకినాడ రూరల్ వైద్యనగర్‌లో ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఎల్లవేళలా పేదల పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, నులుకుర్తి రామకృష్ణ పాల్గొన్నారు.

కళ్లకలక, జరాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-గండేపల్లి

ఇటీవల కాలంలో అధిక సంఖ్యలో వ్యాపిస్తున్న కళ్ల కలకలు, జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సౌమ్య తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆమె మాట్లాడుతూ అంటువ్యాధులు ప్రబలే కాలం కాబట్టి గ్రామాల్లో పనిచేసే ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. డెంగ్యూ, జ్వరాలు, వైరల్ జ్వరాలు, మలేరియా, డయేరియా వ్యాధులపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న ఆరోగ్య సిబ్బంది వద్ద అంటువ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులూ అందుబాటులో ఉంచామని తెలిపారు.


డాక్టర్ సౌమ్య

మహాధర్నా కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ఆగస్టు 9 మహాధర్నా కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, ఇపిఎఫ్ పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కేంద్ర సంస్థలలో 13 లక్షల ఖాళీ పోస్టులను నిరుద్యోగులతో భర్తీ చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజుకు రూ.600 చెల్లించాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అసంఘటితరంగ కార్మికులైన హమాలి, ఆటో ట్రాన్స్ పోర్ట్, భవన నిర్మాణ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాల డిమాండ్ చేశారు. మోడీని గద్దెదించండి. దేశాన్ని కాపాడండి అనే రాజకీయ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ తున్నామని తెలిపారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, టిఎన్టియుసి నాయకులు వీర్రాజు, ఐఎఫ్‌టియు నాయకులు జె.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఆగస్టు 9వ తారీఖున క్విట్ ఇండియా స్ఫూర్తితో విజయవాడ, జిల్లా కేంద్రాలలో జరిగే మహా ధర్నాలను జయప్రదం చేయాలని కార్మికులకు, ఉద్యోగులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పిఎస్.నారాయణ, ఎంఎస్.నారాయణ, పెద్ద పండు, రాజు, ఐఎన్‌టియుసి నాయకులు కె.భవాని, రమణ, మరియమ్మ, మంగమ్మ, బొడ్డు సత్యన్నారాయణ మూర్తి, శ్రీపాదం సత్తిబాబు, గరగ దుర్గబాబు, నాని పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర కార్మిక సంఘాల నాయకులు

మరిన్ని సేవా కార్యక్రమాల పెంపు : ఎఐసిసి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయించింది. బోర్డు సమావేశం ట్రినిటీ హాస్పిటల్లో బుధవారం అధ్యక్షుడు రిక్కీ గూటమ్ అధ్యక్షన నిర్వహించారు. ఎఐసిసి ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్వహించాల్సిన పలు సామాజిక కార్యాచరణపై చర్చించారు. దీనిలో భాగంగా ఈ నెల 19న కాకినాడ జిల్లావ్యాప్తంగా పదివేలకు పైగా మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఎఐసిసితో కలసి పనిచేయడానికి ఆసక్తి గలవారిని సభ్యులుగా చేర్చుకోవడానికి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ స్టీఫెన్ ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిషప్ జోసెఫ్ బెన్నీ, కోశాధికారి పాల్ రాజ్‌కమల్, ఎన్.సామ్యూల్ జోసెఫ్, రెడ్డి అంకిత్ స్టీఫెన్, రూఫస్ కుమార్, డి.చార్లెస్, ఎం.ధర్మపాల్, ఎస్ఇ. ప్రశాంత్ కుమార్, స్టాన్లీ, డి.విల్సన్, డి.జాషువా గిరి, దైవ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు

యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి అందజేత

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

యుటిఎఫ్ ప్రతిష్టాత్మకంగా నిరహిస్తున్న కుటుంబ సంక్షేమ నిధిని మరణించిన సభ్యుని కుటుంబానికి బుధవారం అందజేశారు. ఎంపి యూపీ స్కూల్లో పని చేస్తూ మరణించిన టీచర్ సామన దుర్గ కుటుంబ సభ్యులకు రూ.మూడు లక్షల చెక్కును యుటిఎఫ్ మండల అధ్యక్షుడు బొబ్బరాడ సత్తిబాబు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వై.శివరామ కృష్ణయ్య, పి.పుల్లయ్య, జిల్లా నాయకులు వర్మ, ఎస్‌వి.రామారెడ్డి, ప్రధానకార్యదర్శి ప్రభాకర్, జెవివి జిల్లా అధ్యక్షుడు కెఎంఎంఆర్.ప్రసాద్, హెచ్ఎం బలరాం చౌదరి, విజివి.సుబ్రమణ్యం, పుట్టా వెంకటేశ్వరరావు, కె.బలరామ్మూర్తి, టివివి.సత్యనారాయణ, రమణ పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ పట్ల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - పెద్దాపురం

రామేశ్వరం మెట్టపై అక్రమ మైనింగ్ జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం పెద్దాపురం శివారు పులిమేరు సమీపంలోని దమ్ము పేటలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ రామేశ్వరం మెట్ట మైనింగ్‌పై ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, వైసిపి ఇన్చార్జ్ దవులూరు దొరబాబు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదని చిత్తశుద్ధి ఉంటే మైనింగ్ మాఫియాని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి - కాకినాడ కార్పరేషన్

ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్లో అక్టోబర్ రెండు నుంచి ప్రతిష్టాత్మకంగా ఐదు విభాగాలల్లో ప్రభుత్వం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు ముఖ్య క్రీడాశిక్షకులు, ముఖ్య కార్య నిర్వహణాధికారిణి బి.శ్రీనివాస కుమార్, కె.శ్రీ రమణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ లోగో, మస్కట్‌పై సమీక్ష పోటీ నిర్వహించనున్నారన్నారు. దీనికి గాను ఆగస్టు 2 నుంచి 7వ తేదీ వరకు https://sports.ap.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీనిలో గెలిచిన వీరికి మూడు విభాగాల్లో బహుమతులు అందజేస్తామన్నారు.

దేవాలయ భూమిని కాపాడాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

గైగోలుపాడుకు చెందిన శ్రీవిష్ణాలయానికి దాత ఇచ్చిన భూమి అడంగల్ ప్రకారం ఒక నెంబరు ఉంటే రీ సర్వేలో మరో నెంబర్ వేసి భూమి వివరాలను తారుమారు చేశారంటూ మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము ఆర్‌డిఒకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి తూరంగి గ్రామంలో సర్వే నెంబర్ 186-1లో 30 సెంట్లు భూమి ఉందన్నారు. ఇది రీ సర్వేలో1,180-19 నెంబర్‌లోకి మార్చి ఉందన్నారు. దేవాలయానికి చెందిన భూమి ఈ రీ సర్వే వల్ల పక్కదారి పడుతున్నట్టు తెలియ వచ్చిందన్నారు. కొంతమంది ఈ భూమిపై కన్ను వేశారన్నారు.

6న మహా అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

37 రోజులపాటు జరిగిన మరిడమ్మ అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా ఈ నెల 6న మరిడమ్మ ఆలయం వద్ద మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ సహాయ కమిషనర్ సిహెచ్.రామమోహనరావు తెలిపారు. భారీ స్థాయిలో నిర్వహించే ఈ అన్నదాన కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేరాలు ఘోరాలు

భర్త దాడిలో భార్య మృతి

ప్రజాశక్తి-రాజోలు

భార్యను చితకబాదడంత ఆమె మెడ విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శివకోడులో చోటు చేసుకుంది. పోలీసులు, మృతురాలు కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం అల్లవరం మండలం, కొమరగిరిపట్నంకు చెందిన వాణి మనీషా (25)కు శివకోటి కందికట్టు వారి గ్రూప్‌కు చెందిన బల్ల విజయకుమార్‌తో 2015 వివాహం అయ్యింది. అప్పటి నుంచి తన కుమార్తెను విజయకుమార్ చిత్ర హింసలకు గురి చేసేవాడని మనీషా తండ్రి పొలమూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 28న తన కుమార్తె కింద పడిపోయి ఉన్న ఫోటోలను తనకు వాట్సప్‌లో పంపాడన్నారు. వెంటనే వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్న మనీషాను ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. పరిస్థితి విషమించి ఆమె 30న మరణించింది. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు భర్త విజయకుమార్‌పై రాజోలు ఎస్.ఐ పథ్వి హత్య కేసు నమోదు చేశారు. మనీషకు నాలుగేళ్ల, ఏడాదిన్నర అబ్బాయిలు ఉన్నారు.

వరకట్న వేధింపులతో ఆత్మహత్య

ప్రజాశక్తి - తాళ్లరేవు

అదనపు కట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ పి.శ్రీనివాస్ కుమార్ తెలిపిన వివరాలివి. గాడిమొగ పంచాయతీ పెదవలసలకు చెందిన కస్తూరి మహాలక్ష్మి (20)కు రామన్నపాలెంకు చెందిన పంతాడి సూకరాజుకు 2021లో వివాహమయ్యింది. వారికి 11 నెలల బాబు ఉన్నాడు. భర్త అత్తమామలు నిత్యం వేధింపులకు గురి చేయడంతో మహాలక్ష్మి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

ఎరువుల అక్రమ నిల్వలు సీజ్

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఉండూరు పరిధిలోని మామిళ్ల దొడ్డి పంట పొలాల సమీపంలో అక్రమంగా నిల్వ చేసిన ఎరువుల బస్తాలను అధికారులు బుధవారం పట్టుకున్నారు. పంట పొలాల మధ్య భారీగా ఎరువుల నిల్వలు ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు మండల వ్యవసాయ అధికారి ఐ.సత్య స్థానిక పోలీసుల సాయంతో ఆకస్మికంగా దాడులు జరిపారు. సుమారు రూ. లక్ష విలువైన 86 ఎరువుల బస్తాలను సీజ్ చేశారు. ఈ దందాను నడిపిస్తున్న వ్యక్తులు ఎరువుల బస్తాలను వదిలిపెట్టి పరారయ్యారు. ఈ కేసును సామర్లకోట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సినిమా టీమ్

'ఉలిక్కిపడిన ఉప్పాడ' షూటింగ్ పూర్తి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మత్స్యకారుల జీవితాలను అర్థం పట్టే విధంగా ఉలిక్కిపడిన ఉప్పాడ సినిమా ఉంటుందని ప్రముఖ నటుడు గౌతమ్‌రాజ్, దర్శకుడు సాయికుమార్, సినీనటి నైనా పేర్కొన్నారు. బుధవారం కాకినాడ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ భవనంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సినిమాను మూడు నెలపాటు తీశామన్నారు. బుధవారంతో సినిమా షూటింగ్ పూర్తయిందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే యదార్థ సంఘటన ఆధారంగా సినిమా తీసినట్టు చెప్పారు. మత్స్యకారుల జీవనంపై ఈ చిత్రంలో సన్నివేశాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో నిర్మాత ఉదయ్ కిరణ్, నటులు భారత్, శ్రీరామ్, వెంకట్, కల్కి, గంగాధర్ పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాలి

ప్రజాశక్తి-కాకినాడ

పాఠశాల, కళాశాలలో సనాతన ధర్మాన్ని ప్రారంభిస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొట్టుసత్యనారాయణ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.రాము, ఎం.గంగా సూరిబాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆగస్టు 6 నుంచి అన్నవరం నుంచి పాఠశాల, కళాశాలల్లో సనాతన ధర్మ ప్రచారం కార్యక్రమం చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు. భిన్న మతాలు భిన్న సంస్కృతులకు చెందిన విద్యార్థులు చదువుతూ ఉంటారని వారందరిలో శాస్త్రీయ దక్పథాన్ని, లౌకిక వాదాన్ని పెంపొందించాలి తప్ప మత కార్యక్రమాలు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం పిల్లంక పరిధిలోని కొత్తలంకలో వరదల్లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్న వారికి బుధవారం వైసిపి నాయకులు శ్రీనురాజు ఆధ్వర్యాన సాయం అందించారు. నాయకులు చింతలపాటి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో 600 మంది వరద బాధితులకు చికెన్ బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు కూరాటి శ్రీకష్ణ, వైస్ ప్రెసిడెంట్ కాగిత రాజు, ఎంపిటిసి మోర్తా బీమా భాయ్, గ్రామ కమిటీ కన్వీనర్ కె.కృష్ణరాజు, సాగి బొజ్జి రాజు, సాగి హరిబాబు, సాగి కుమార్ రాజు, కోరుకొండ చంటి, కూరాటి వాసు, శివరామరాజు, అంగన్వాడీ వర్కర్ సుజాత, వాలంటీర్ గోపాలకష్ణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి మండలం మురారి గ్రామ శివారు జాతీయరహదారి పోలవరం వంతెనపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలివి.. మురారి గ్రామానికి చెందిన శివ గండేపల్లి వైపు నుంచి వస్తున్నాడు. ఈ సమయంలో మురారి నుంచి జగ్గంపేట వైపు వెళ్లే ప్రొక్లెయినర్ అతనిని ఢీకొంది. ఈ ప్రమాదంలో శివకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం చేసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నట్లు సమాచారం.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం చెందిన బద్రి వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందాడు. మృతిని కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప బుధవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు ఆరిగెల నానాజీ నాయకులు రవణం మధు,పెయ్యల దుర్గారావు,సలాది శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

యానాం వార్తలు


నివాళి అర్పిస్తున్న ఆర్ఎఒ, అధికారులు

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

ప్రజాశక్తి- యానాం

స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్డులోని ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగం, మున్సిపల్ మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ, కొల్లు ప్రసాద్, రాజు పాల్గొన్నారు.

నేడు తాగునీటికి అంతరాయం

ప్రజాశక్తి - యానాం

యానాం టౌన్ వాటర్ వర్క్స్‌లో నిర్వహణ పనులు జరుగుతున్నందున గురువారం సాయంత్రం తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజా పనుల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు కాళ్ళ నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మెట్టకూరు, గోపాల్ నగర్, అంబేద్కర్ నగర్, ఫ్రాన్స్ తిప్ప, కురసాంపేట ప్రాంత వినియోగదారులు సహకరించాలని కోరారు. నీటిని వథగా వాడరాదని సూచించారు.

ఎల్‌డిసి పరీక్ష కేంద్రాల కోసం పరిశీలన

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ శాఖల్లో లోయర్ డివిజన్ క్లర్క్ (ఎల్‌డిసి)లు, స్టోర్ కీపర్ గ్రేడ్-3 పోస్టుల భర్తీకి ఈనెల 27న రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రాత పరీక్ష నిర్వహణ కేంద్రాలు ఏర్పాటు కోసం కనకాలపేట ప్రభుత్వ పాఠశాల, చైతన్య స్కూల్, ఎస్ఆర్‌కె ఆర్ట్స్ కళాశాలలను బుధవారం ఆర్ఎఒ మునిస్వామి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎస్ఆర్‌కె.ప్రిన్సిపల్ వరుగు భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుదుచ్చేరికి ప్రయివేటు బస్సు సర్వీస్ ప్రారంభం

ప్రజాశక్తి - యానాం

యానాం నుంచి పుదుచ్చేరికి డైరెక్ట్ బస్సు సర్వీస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ప్రజల నుంచి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చారని దాని దృష్ట్యా శ్రీకృష్ణ ట్రావెల్స్ ప్రైవేట్ సంస్థతో మాట్లాడి 36 సీట్ల వాల్వో స్లీపర్ క్లాస్ బస్సును బుధవారం ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 4:30 గంటలకు యానాం న్యూ బస్టాండ్ నుండి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:30 గంటలకు పుదుచ్చేరికి చేరుకుంటుందని అన్నారు. వివిధ పనులకు పుదుచ్చేరికి వెళ్లే ప్రయాణికులకు ముఖ్యంగా విద్యార్థులకు ప్రయాణం సులభంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీకష్ణ ట్రావెల్స్ యాజమాన్యానికి కతజ్ఞతలు తెలిపారు. బస్సు సదుపాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ ఆన్‌లైన్ సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి - యానాం

యానాం విద్యుత్ వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కరించేందుకు ఆన్‌లైన్ సర్వీసులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ ఇంజనీరు లంక కృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు నూతన సర్వీసులు, లోడ్ పెంచడం, తగ్గించడం, క్యాటగిరి మార్చడం, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు ఇతర సర్వీసుల కోసం www.electricity.py.gov.in///www.pedservices.py.gov.in వెబ్ సైట్‌లలో అప్లై చేసి ఆ అప్లికేషన్‌ను విద్యుత్ శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఆగస్టు1 నుంచి ఈ సర్వీస్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. గృహ వినియోగదారులు, షాపులు, కంపెనీల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సిఎం వైఎస్.జగన్ చిత్రపటానికి వైసిపి నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వైసిపి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాదా గోవింద కుమార్, రాయుడు గంగాధర్, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ మాట్లాడారు. బిసిలకు అత్యంత ప్రాధాన్యత కల్పించింది వైఎస్.జగన్ ప్రభుత్వం అన్నారు. 56 బిసి కార్పొరేషన్లు, మూడు రాజ్యసభ, ఐదు మంత్రి పదవులు కల్పించి బిసిలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. అటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కించపరుస్తూ ప్రజలలో మనుగడ కోల్పోతున్న టిడిపి మనుగడ కోసం కొంతమందిని రెచ్చగొట్టి ఇటువంటి కార్యక్రమాలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకన్న, ధూళిపూడి బాబి, పంపన రామకృష్ణ, రెడ్డి సతీష్, రెడ్డి నాగు, శ్రీనివాసరెడ్డి, అంజిబాబు, సిహెచ్.చలపతి, బొంతు మోహన్, అన్నవరం, రేవు మల్లీశ్వరి, పరమేశ్వరరావు మల్లేష్, సర్పంచులు వెంటపల్లి నూకరాజు, శాఖ శంకరుడు పాల్గొన్నారు.

హైవే హోటల్స్‌లో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గండేపల్లి

జాతీయ రహదారిపై ఆనుకుని ఉన్న దాబా హోటల్స్ యాజమాన్యం రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వై.గణేష్ కుమార్ తెలిపారు. బుధవారం హైవేపై ఉన్న అన్ని దాబా హోటల్స్ యజమానులకు ఎస్ఐ గణేష్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. రాత్రి 10:30 గంటలకు హోటల్స్ అన్నీ మూసివేయాలన్నారు. దాబాల్లో అక్రమ మద్యం అమ్మకాలు, మందు తాగే వారిని అనుమతించడం చేయకూడదన్నారు. అలా చేసే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడేందుకు గుర్తుతెలిన వ్యక్తులు హోటల్స్ వద్దే ఎక్కువ సమయం ఎక్కువ గడుపుతున్నారని, అటువంటి వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలన్నారు.

పోషకాహార కిట్లను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

గర్భిణులు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ-ఇంటికే రేషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాల్లో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, ఇంటికే రేషన్ కార్యక్రమం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జాయింట్ కలెక్టర్ ఇలక్కియ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు టి.ఆదిలక్ష్మి, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, కాకినాడ పట్టణ మార్కెటింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, కాకినాడ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కె.ప్రవీణ తదితరులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కె.ప్రవీణ, జిల్లా శిశు సంరక్షణ అధికారి సిహెచ్.వెంకటరావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ డి.పుష్పమణి, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, డిఎస్ఒ ఎంవి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పూడిక తొలగింపు

ప్రజాశక్తి -కరప

రైతుల ఫిర్యాదుతో పంట కాలువలోని గుర్రపు డెక్క, చెత్త తొలగించినట్టు తహశీల్దారు పి.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ భూములకు నీరు సక్రమంగా విడుదల కావడం లేదని కురాడ గ్రామ రైతుల ఫిర్యాదుపై ఎంఎల్ఎ కురసాల కన్నబాబు ఆదేశాల మేరకు నీటి పారుదల అధికారుల సమన్వయంతో కురాడ, చినమామిడాడలో పర్యటించారు. చింతపల్లి లాకుల వద్ద సంపర బోది కాలువలో పెరుకుపోయిన చెత్తను తొలగించారు.
ఫోటో 1.సంపర బోది కాలువ వద్ద చెత్తను తొలగించుట .
2. చింతపల్లి లాకు వద్ద చెత్తను తొలగిస్తున్న సిబ్బంది.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -కరప


మండలంలో వివిధ గ్రామాల్లో వాలంటరీ పోస్టులు ఖాళీలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ కె.అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొర్రిపూడి గ్రామంలో 2, నడకుదురులో ఒకటి, వేములవాడలో ఒకటి వాలంటీర్ పోస్టు ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. ఈ గ్రామాల్లో అర్హులైన అభ్యర్థులు ఈ నెల ఐదు నుండి ఎనిమిదవ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిన వాలంటీర్లకు ఈ నెల 16వ తేదీన ఆమోద పత్రాలు అందిస్తామన్నారు.

సహకార సంఘ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కాజులూరు

రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ సహకార సంఘం అభివృద్ధి పథంలో నడిచేలా కృషి చేస్తామని సంఘం అధ్యక్షుడు తొగరు చంద్రశేఖర్ అన్నారు. బుధవారం సహకార సంఘ భవనంలో నూతనంగా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ విలేకరులతో బిసి సంక్షేమ సమాచార సినిమాటోగ్రఫీ మంత్రి వేణుగోపాలకష్ణ తనపై నమ్మకంతో సహకార సంఘ అధ్యక్షులుగా నియమించారన్నారు. చంద్రశేఖర్‌ను యువనేత చెల్లుబోయిన నరేన్, డివి.నరసింహారాజు, వి.రామకష్ణంరాజు, దాట్ల విజయ గోపాలరాజు తదితరులు అభినందించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం


పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. జి.వేమవరం పంచాయతీ మట్లపాలెం కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధి కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, వైసిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద కుమార్, రాయుడు గంగాధర్, టిల్లపూడి నాగేశ్వరరావు, ధూళిపూడి బాబీ, దెయ్యాల సత్యనారాయణ , యర్రంనీడి అప్పారావు మట్టా లింగమూర్తి, శ్రీపాదం శ్రీనివాస్, వార్డు సభ్యులు దెయ్యాల బాలముని కుమారి, కొప్పిశెట్టి వెంకట్, పినపోతు స్వామి, రేవు మల్లేశ్వరి, పెయ్యల మంగేష్, పోతుల రత్నకుమారి, మైదు హరిబాబు, కామాడి మాతరాజు, వాసంతి పాల్గొన్నారు.

మహారాజశ్రీ కొవ్వూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
F.D.I.A. No. 1/2022
O.S. 262/2018

Between:
1. చందా రవీంద్రనాథ్
2. మండా సుందరయ్య
-పిటీషనర్లు/వాదులు
మరియు
మన్నే వెంకటరావు, S/o. అచ్యుతరామయ్య, R/o. D.No. 3-147, రాజేశ్వరి కాన్వెంట్ దగ్గర, చాగల్లు, చాగల్లు మండలము, తూర్పుగోదావరి జిల్లా. ప్రస్తుత చిరునామా: ఫ్లాట్ నెంబర్ 301, 3rd ఫ్లోర్, కుసుమ ఎన్‌క్లేవ్, ఆర్.ఆర్ టౌన్‌షిప్, కొత్త డిఎస్‌పి ఆఫీస్ దగ్గర, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా.
-రెస్పాండెంటు/ ప్రతివాది

పై నెంబర్ ఫైనల్ డిక్రీ పిటీషన్ నందు మీరు రెస్పాండెంటు అయి ఉన్నారు. మీకు ఎన్నిసార్లు నోటీసులు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను పంపించిననూ మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనకుండా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 21-08-2023వ తేదీన ఉదయము 10.30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, మీ తరపు న్యాయవాది వారి ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలియచేసుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
గంధం నరసింహారావు
వి.(జి).బంగారు లక్ష్మి
కొవ్వూరు న్యాయవాదులు, కొవ్వూరు
ది.03-08-23 సెల్:9440382780

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 16/2021 in I.A.No. 175/2017 in O.S.No. 250/2011

Between:
Konala Venkata Rama Reddy
...Petitioner /Plaintiff /DHR
AND
Suggala Srinivasu & 3 Others
...Respondents /Defendants /JDR

ప్రతివాదులు:
1) Suggala Srinivasu, S/o. Pichchayya, Male, 50 Yrs, Business, D.No.3-119, Ajjaram, Peravali Mandal, TJCJC.
2) Suggala Satyavathi, W/o. Srinivasu, Female, 45 Yrs, House Wife, D.No.3-119, Ajjaram, Peravali Mandal, TJCJC.
3) Suggala Karthik, S/o. Srinivasu, Male, 25 Yrs, Business, D.No.3-119, Ajjaram, Peravali Mandal, TJCJC.
4) Suggala Satish, S/o. Srinivasu, Male, 20 Yrs, Business, D.No.3-119, Ajjaram, Peravali Mandal, TJCJC.

వాది వేయించిన ప్రకటన

పై నెంబరు దావాలో 1 నుండి 4వ ప్రతివాదులైన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కాబట్టి మీరు **ది.01-09-2023 తారీకున ఉదయం గం॥ 10:30 గంటలకు పై నెంబరు కోర్టులో హాజరు కావలెను.** లేని ఎడల సదరు పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించంచబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

వేదుల వెంకటేష్
అడ్వకేట్, తణుకు.
31-7-23. సెల్: 98481 65974

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ తూ॥గో॥జిల్లా, రాజానగరం మండలం మరియు గ్రామ కాపురస్తుడు **దవులూరి పెద్ద సత్యనారాయణమూర్తి గారి కుమార్డు దవులూరి పూసలరావు** గారిచ్చిన సంజాయిషీపై ఈ ప్రకటన జారీ చేయడమైనది.

రాజానగరంలో SRO లో **(1) రిజిష్టర్డు GPA 8159 of 2021, తేది. 11-10-2021, (2) రిజిష్టర్డు దస్తావేజు 12697 of 2012, తేది. 26-12-2012, (3) రిజిష్టర్డు దస్తావేజు 12705 of 2012, తేది. 26-12-2012 మరియు (4) రిజిష్టర్డు దస్తావేజు 1392 of 2013, తేది. 11-02-2013** లు రాజానగరం మండలం పాలచర్ల గ్రామానికి చెందిన R.S. No. 372, య. 10-45 సెంట్లు భూమి తదుపరి అప్రూవల్ లే-అవుట్ ప్లాట్ నెం. 25, సర్వే నెంబర్లు 367, 368, 369 & 372/2 'మైత్రి వనం' అను పేరుతో కట్టిన బి-బ్లాక్‌లో సెకండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెంబరు 304 'దీపు కన్‌స్ట్రక్షన్స్'తో కలిగిన దస్తావేజులన్నీ దివి. 13-01-2023 తేదీన కొవ్వూరులో రిజిస్ట్రేషన్ చేయుటకు అదేరోజు ఉదయం 10 గంటలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపునకు వెళ్ళి కొవ్వూరులో జిరాక్స్ నిమిత్తం వెళ్ళగా మార్గ మధ్యమంలో పడిపోయినవి. ఎవ్వరికైనా దొరికినచో సదరు దస్తావేజులు నాకు గాని, నా క్లయింటకు గాని అందచేయండి.

నా క్లయింట్ సెల్ నెం. 9963527777

అల్లంకి రఘురామ్
అడ్వకేట్ & నోటరీ
పెద్దవీధి, జాంపేట, రాజమండ్రి-3
సెల్: 9247465589

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీమతి ముత్తాబత్తుల నాగమణి, భర్త: వెంకటేశ్వరరావు గార్కి నాగుల్లంక గ్రామంలో గల డాక్యుమెంట్ నెంబర్ 1676/2023 సేల్డ్ డీడ్ డాక్యుమెంట్ పొందియున్నారు. సదరు ఆస్తిని గృహ నిర్మాణం చేయుట కొరకు వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమలాపురం బ్రాంచి నందు ఋణం తీసుకొనుచున్నారు. సదరు ఆస్తికి సంబంధించి లింకు డాక్యుమెంటు ఒరిజినల్ రిజిస్టర్ దస్తావేజు నెంబర్ 532/2010 (తేది.29-03-2010) ఈ రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్‌కు లింకు డాక్యుమెంట్‌గా ఉన్న 309/2006 (తేది. 13-03-2006) ఈ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం నాగుల్లంక ఇంటి దగ్గర నుండి అమలాపురం వచ్చే దారిలో పడిపోవటం జరిగింది. వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అమలాపురం బ్రాంచి నుండి నా క్లయింట్ ఋణాన్ని వినియోగించుకుంటున్నారు. ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయిన దృష్ట్యా ప్రత్యమ్నాయంగా సేల్ డీడ్ 1676/2023 (తేది.27-04-2023). దీనికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ సేల్ డీడ్ 532/2010 యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్స్ సదరు బ్రాంచ్‌కు అవసరమైన అన్ని డాక్యుమెంట్స్‌తో పాటు డిపాజిట్ చేస్తున్నారు.

కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ కనుగొన్న లేదా దొరికిన వారు ఈ దిగువ ఇవ్వబడిన చిరునామాకు లేదా పైన తెలిపిన నా క్లయింట్ చిరునామాకు వాపస్ చేయగలరు. ఇంకనూ తెలియజేయునది ఏమనగా ఈ డాక్యుమెంట్స్ దొరికినవారు ఎవరైన వీటిని వినియోగించిన ఎడల చట్ట విరుద్ధమగును మరియు వారిపై అవసరమైన చట్టమైన చర్యలు తీసుకొనబడును. కావున ఈ ప్రకటన జారీ చేయడమైనది.

ఎన్.రమేష్, అడ్వకేట్ & నోటరీ
అమలాపురం, సెల్: 8008027999

రత్నగిరిపై పలువురు ఉద్యోగుల బదిలీలు

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం దేవస్థానంలో వివిధ కేడర్ల ఉద్యోగులందరికీ మంగళవారం అంతర్గత బదిలీలు పారదర్శకంగా జరిగాయి. దీంతో కొంతమంది ఉద్యోగుల్లో అసంతృప్తి నెలకొందని వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. పలువురు ఉద్యోగులు ఇప్పటివరకు ఆయా విభాగాల్లో ఏళ్ల తరబడి పని చేస్తున్నారు. దీని వల్ల కొంతమందిలో అలసత్వంతో అవినీతికి అలవాటు పడుతున్నారని పలు ఫిర్యాదులు దేవదాయ శాఖ కమిషనర్‌కు వెళ్లాయంటున్నారు. వారికి చెక్ పెట్టాలనే ఉద్దేశంతో ఇటీవల కమిషనర్ కార్యాలయం నుండి దేవాలయాల్లో ఆయా విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులను ప్రతి మూడు నెలలకు ఒకసారి అంతర్గతంగా బదిలీలు చేయాలని ఆదేశాలందాయి. ఈ నేపథ్యంలోనే దేవస్థానం ఎస్.ఆజాద్ భారీ స్థాయిలో ఒకేసారి కింద నుండి పై స్థాయి వరకు ఉద్యోగులను బదిలీ చేశారు.

ఇళ్ల వద్దకే పోషకాహార కిట్లు

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు వారి కుటుంబ సభ్యుల అభియిష్టాన్ని పరిగణనలోకి తీసుకుని టేక్ హోం రేషన్ (టీహెచ్ఆర్) కింద పోషకాహార కిట్లను ఇళ్ల వద్దకే అందిస్తారని హోం మంత్రి తానేటి వనిత తెలిపారు. ఈ కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారన్నారు. స్థానిక లీటరరీ క్లబ్‌లో మహిళా అభివృద్ధి శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పౌష్టికాహారాని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ విధానం వల్ల ఎలాంటి అక్రమాలకు తావుండదన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. జెసి తేజ్‌భరత్‌తో కలిసి చిన్నారులకు గోరుముద్దలు తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి, ఐసిడిఎస్ పీడీ కె.విజయకుమారి, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు మన్నే పద్మ, గంద్రోతు అంజలీదేవి, ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ జక్కంపూడి కిరణ్, జిల్లా పౌర సరఫరాల అధికారి కె.విజయభాస్కర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ఎ.కుమార్, మున్సిపల్ కమిషనర్, బి. శ్రీకాంత్, తహశీల్దార్ బి.నాగరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ దమనకాండపై నిరసన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

భారత రిపబ్లిక్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కళాశాలల విద్యార్థులు మణిపూర్ లో జరిగిన హింసకాండకు నిరసనగా బుధవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆర్‌పిఐ జిల్లా అధ్యక్షులు గిడ్డి జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ ఈ దేశంలో సుమారు 70 రోజులుగా మణిపూర్లో జరిగిన ఘటనలపై సిబిఐ విచారణ జరుగుతున్న నేపథ్యంలో హింసకాండ బాహ్య ప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్ నిలిపేసిన సిఎంను రాజీనామా చేయించాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ కన్వీనర్ పంతగడి నరసింహమూర్తి, చీకురమల్లి శ్రీనివాస్,మోర్త ధనకాసులు, వివిఎస్ ఎన్ఆర్.జూనియర్ కళాశాల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహారాజశ్రీ కడప రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
I.A.No. 187/2022
O.S.No. 285/2022

గాండ్ల చక్రవర్తి, S/o నారాయణస్వామి, 42 సం॥లు, డోర్‌నెం.9/148, శ్రీరాములపేట, ప్రొద్దుటూరు.
...పిటిషనర్/వాది

Vs

2. తమతం వరలక్ష్మీదేవి, W/o వెంకటశివకుమార్, హిందూ, 45 సం॥లు, డోర్‌నెం.46/15, 22/1 ఫ్లాటఖ్ నెం.8, సూర్యబిల్డింగ్ దనవాయిపేట, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.
...2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది

నోటీసు

వాది పై నెంబరు O.S.No.285/2022ను Permanent Injuction కోరి మరియు I.A.No.187/2022వ పిటిషన్‌ను Temparary Injuction కోరి దాఖలు చేసి వున్నారు. అట్టి I.A. నందు 2వ రెస్పాండెంట్ 2వ ప్రతివాది అయిన నీకు ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల 17/8/2023వ తేదీన పై కోర్టు యందు ఉ.10.30గం॥లకు స్వయంగా కానీ, లాయరు గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగ తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 17/8/2023

//By Order of the Court//
ఎన్.వి.వరప్రసాద్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

GOVERNMENT OF PUDUCHERRY
YANAM DIVISION
PUBLIC WORKS DEPARTMENT

No. 376/PW/EE/DB/YNM/2023-24 **Yanam,date:02-08-2023**

PRESS NOTICE FOR E-TENDER

On behalf of the President of India, tenders are invited through e-tendering by the Executive Engineer, Public Works Department, Yanam for 03 Nos of Civil/ Electrical works of Tender No. 67, 68 and 69/EEY/2023-24 from the contractors/ firms who are having valid ikey and Digital Signature Certificate and registered in Puducherry State, PWD by verifying the tender is assigned for each work from website **https://pudutenders.gov.in**

1) Tenders can be downloaded from 03-08-2023 at 10.00 A.M onwards.
2) The date and time of receipt of tenders on or before 09-08-2023 up to 4.00 P.M.

Further details can be seen at e-procurement website **https://pudutenders.gov.in** from 03-08-2023 at 10.00 A.M onwards and may contact Public Works Department, Yanam during Office hours.

Sd/- **EXECUTIVE ENGINEER**
YANAM DIVISION, P.W.D., YANAM

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 52/2022
O.S. No. 234/2021

Between:
Kadali Pattabhi
...Petitioner/ D.Hr.
AND
Gada Suribabu, S/o. Nageswara Rao, Hindu, aged 45 years, rsident of D.No. 2-30, Mutyamvari Street, Burrilanka Village, Kadiyam Mandal, Presently Kesavaram Village, Mandapeta Mandal.
...Respondent/ J.Dr

పై నెంబరు గ్రంథంలో రెస్పాండెంటు/ జె.డి.ఆర్. అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 11-8-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రంథను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **డి.సత్యనారాయణమూర్తి**
02-8-2023 అడ్వకేట్, రాజమండ్రి

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, రాజమహేంద్రవరం వారి కోర్టులో
Crl. T.R.O.P. No. 5/2023

Between:
వద్దాది వెంకటరావు, S/o. తిరుపతిరాజు, విష్ణు ఆలయం రోడ్డు, జగన్నాయకపూర్, కాకినాడ, కాకినాడ జిల్లా. **-పిటిషనరు**
మరియు
1. గుత్తుల భాస్కరరావు, S/o. నారాయణరావు, హిందువు, వయస్సు 47 సం॥రములు, డో.నెం. 36-1-1, 2nd Floor, పచ్చమెట్లవారి వీధి, ఇన్నీసుపేట, రాజమహేంద్రవరం.
2. తలారి భానుప్రకాష్, S/o. రామారావు, హిందువు, వయస్సు 45 సం॥రములు, డో.నెం. 36-43-13, జీరావారి వీధి, ఇన్నీసుపేట, రాజమహేంద్రవరం.
-రెస్పాండెంట్లు

పై కేసులో గుత్తుల భాస్కరరావు మరియు తలారి భానుప్రకాష్ ప్రతివాదులు అయి ఉన్నారు. శ్రీ కోర్టు వారి ఆదేశాల మేరకు పైన పేర్కొన్న ఇరువురు రెస్పాండెంట్లు **ది. 07-08-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అలా హాజరు కాని ఎడల శ్రీ కోర్టు వారు రెస్పాండెంట్లు పరోక్షమున తీర్పు చెప్పెదరు.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
తవ్వల వీరేంద్రనాథ్
రాజమహేంద్రవరం పిటిషనరు తరపు న్యాయవాది
ది.01-8-23 రాజమహేంద్రవరం

IN THE COURT OF I ADDL. SENIOR CIVIL JUDGE: KAKINADA
I.P.NO.16/2023

Between:
Madala Kumar, S/o. Parvatheswara Rao, aged 34 yrs., D.No.11-5-36, Veera Raghavapuram, Samalkot Mandal, E.G. Dist.
...Petitioner
And
M/s. Fullerton & 11 Others ...Respondents

To Respondents:
1. **M/s. Fullerton,** Rep. by its Branch Manager, New Municipal Office, Pithapuram.
2. **M/s. Shriram Finance**, Rep. by its Branch Manager, Main Road, Samalkot, E.G. Dist.
3. **M/s. HDFC Bank**, Rep. by its Branch Manager, D.No.6-1-09, Vajjulavari Street, Suryanarayana Street, Peddapuram.
4. **M/s. Bajaj Finance**, Rep. by its Branch Manager, Main Road, Samalkot, E.G. Dist.
5. **M/s. HDB Finance Services**, Rep. by its Branch Manager, Main Road, Kakinada.
6. **Pulla Kumar**, S/o. Not known, aged 45 yrs., Finance Business, Peddapuram.
7. **Sarugolu Apparao**, S/o. Not known, aged 45 yrs., Private Employee, Peddapuram.
8. **Donka Sankar**, S/o. Not known, aged 34 yrs., Private Employee, Peddapuram.
9. **Sannabathula Ayyappa**, S/o. Sathibabu, aged 26 yrs., Private Employee, Opp. Union Bank, Samalkot, E.G. Dist.
10. **Vandrasi Trimurthulu**, S/o. Venkata Ramana, aged 48 yrs., Private Employee, Veera Raghavapuram, Samalkot, E.G. Dist.
11. **Badireddi Veera Sivaji**, S/o. Not known, aged 46 yrs., Private Employee, Peddapuram, E.G. Dist.
12. **Nallam Veerabhadra Rao**, S/o. Not known, aged 50 yrs., Private Employee, Peddapuram, E.G. Dist.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసి యున్నారు. కావున సదరు పిటిషన్‌లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది.**18-08-2023** తేదీన ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
YELURI SUBRAHMANYAM
Advocate, D.No.27-5-13,
Buddhavarapuvari Street,
Kakinada, Cell: 9848333171

మహారాజశ్రీ కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 6/2023

Between:
వెచ్చా శ్రీరామమూర్తి **-పిటిషనర్**
మరియు
బొడ్డు సుబ్బారావు మరియు ఇతరులు
-రెస్పాండెంట్లు

రెస్పాండెంట్లు:
1. బొడ్డు సుబ్బారావు, S/o. లక్ష్మీపతి, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, డో.నెం. 2-80, R/o. చిరతపూడి గ్రామం (V), అంబాజీపేట (M), డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533229.
2. బొడ్డు ప్రశాంత్, S/o. సుబ్బారావు, వయస్సు సుమారు 32 సంవత్సరాలు, డో.నెం. 2-80, R/o. చిరతపూడి గ్రామం (V), అంబాజీపేట (M), డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533229.
3. వెచ్చా రామారావు, S/o. సత్యనారాయణమూర్తి, వయస్సు సుమారు 64 సంవత్సరాలు, డో.నెం. 2-147, మెయిన్‌రోడ్, ఉచ్చిలి గ్రామం (V), ఆత్రేయపురం (M), డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533235.
4. ముదునూరి అర్జునరాజు, S/o. రామరాజు, వయస్సు సుమారు 55 సంవత్సరాలు, డో.నెం. 2-125, ఉచ్చిలి గ్రామం (V), ఆత్రేయపురం (M), డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533235.
5. ముదునూరి యేసురాజు, S/o. రామరాజు, వయస్సు సుమారు 50 సంవత్సరాలు, డో.నెం. 2-125, ఉచ్చిలి గ్రామం (V), ఆత్రేయపురం (M), డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533235.

పై పిటీషనరు మీపై శ్రీ కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఐ.పి. 6/2023 గా తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పిటిషను దాఖలు చేసియున్నాడు. దానిపై శ్రీ కోర్టు వారు ఈ పేపరు నందు పబ్లికేషను ద్వారా నోటీసు ఆర్డర్ వేసియున్నారు. కావున పై రెస్పాండెంట్లుకు గాని, మరి ఎవరికైనను అభ్యంతరములు ఉన్న యెడల **ది. 17-08-2023వ తారీఖున ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీ వాదన స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ వాదనను తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును.

కొత్తపేట **కె.రాజారావు,** అడ్వకేట్
ది.03-8-23 కొత్తపేట, సెల్: 9849294203